రైతు బంధు కోసం ర్యాలీ చేసిన బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు

ఇల్లందు, అక్టోబర్ 22: రైతులకు రైతుభరోసా ఇవ్వాలని కోరుతూ గత ఆదివారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, దిష్టిబొమ్మ దహనం చేసిన ఘటనకు సంబంధించి పోలీసులు బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేశారు. 21మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు.

గిరిజన విద్యాభివృద్ధికి వసతి సౌకర్యాల కల్పన

ఐటీడీఏ డీడీ మణెమ్మ

బాల, బాలికలను లాటరీ ద్వారా ఎంపిక చేస్తున్న ఐటీడీఏ డీడీ మణెమ్మ

భద్రాచలం, అక్టోబర్ 22: గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి గిరిజన సంక్షే మశాఖ పాఠశాలల్లో వసతి సౌకర్యాలు కల్పించామని ఐటీడీఏ డీడీ మణెమ్మ అన్నారు. మంగళవారం సమావేశ మందిరంలో జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశా లకు 75 మంది దరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో లాటరీ ద్వారా ఎంపిక చేశారు. 6వ తరగతిలో 21 సీట్లు, ఏడవ తరగ తిలో 7 సీట్లు, 8వ తరగతిలో 8, పదో తరగతిలో 2 సీట్లు లాటరీ పద్ధతిలో డ్రా తీసి ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈవో తోటమళ్ల రమ, ఏసీఎంవో రమణయ్య, వికాసం పాఠశాల హెచ్ఎం అరుణకుమారి, ఏటీడీవోలు చంద్రమోహన్, రాధమ్మ, ఏవో ప్రమీలబాయ్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గురుకులాల వ్యవస్థాపకుడు శంకరన్ జయంతి

పాల్వంచ/ పాల్వంచ రూరల్, అక్టోబర్ 22: గురుకులాల వ్యవస్థాపకుడు ఎస్ఆర్ శంకరన్ జయంతిని స్వేరోస్ ఆధ్వర్యంలో స్థానిక నటరాజ్ సెంటర్‌లో శుక్రవారం నిర్వ హించారు. స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య సహా పలువురు సభ్యులు హాజరై శంకరన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సము ద్రాల సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే, పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి (ఎస్)లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలోనూ శంకరన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, అక్టోబర్ 22: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజా మున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహో మాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

బొగ్గు టిప్పర్ క్లీనర్ల సమ్మె వాయిదా

టేకులపల్లి, అక్టోబర్ 22: కోయగూడెం బొగ్గు టిప్పర్ క్లీనర్లు జీతాల విషయమై సమ్మె చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. మంగళవారం తాత్కాలికంగా సమ్మె వాయిదా వేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియ(టీయూసీఐ)జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, మోటర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పాయం వెంకన్న టిప్పర్ డ్రైవర్లతో సమావేశం నిర్వహించి వేతనాల పెంపుపై టిప్పర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కోరం సురేందర్ ఆధ్వ ర్యంలో జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో తాత్కాలికంగా ఈ నెల 28వ తేదీ వరకు సమ్మె వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిప్పర్ల అధ్యక్షుడు నర సింహారావు, వరద రామచంద్రయ్య, జర్పుల సుందర్, మధార్, చింటూ రాజేష్, చంటి, వీరభద్రం, రమేష్‌బాబు, నరసింహారావు, రాజా, సురేష్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోత్ బద్రి, W/o: పప్రాం, వయస్సు:** 72 సం॥లు, **వృత్తి** :కూళీ, **నివాసం:** ఇ.నెం. 5-10-11, కోర్టు ఏరియా,సివిల్‌లైన్,ఇల్లందుగ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిజిష్టారు మరియు ఇల్లందు సబ్ రిజిష్టారు వారి ఇలాఖా, ఇల్లందు కోర్టు ఏరియా, సివిల్ లైన్‌లో గల సర్వే నెం. 537, **డాక్యుమెంట్ :525/2023,** ఇంటి నెంబరు :5-10-11, విస్తీర్ణము : 63 చ॥గ॥, నందు 567చ॥అ॥ లు గల స్థిరాస్థినకు హద్దులు :**తత్తరము** :రోడ్డు, **దక్షిణము** : రవి ఇల్లు, **తూర్పు:** దుర్గా ప్రసాద్ ఇల్లు, **పడమర** : రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కళాశాల ప్రగతిలో గోపాలకృష్ణ సేవలు కీలకం

అశ్వారావుపేట, అక్టోబర్ 22: స్థానిక వ్యవసాయ కళాశాల ప్రగ తిలో అసోషియేట్ ప్రొఫెసర్ డా.జి.గోపాల కృష్ణమూర్తి సేవలు కీలకమని అసోషియేట్ డీన్ డా.జే.హేమంత్‌కుమార్ అన్నారు. క్షేత్ర అభివృద్ధిలో అందించిన సేవలు స్ఫూర్తినీయమని అన్నారు. కళాశాల ప్రొఫెసర్ డా.గోపాలకృష్ణమూర్తి హైదరాబాద్ బదిలీ కావడంతో విద్యార్థులు మంగళవారం సత్కరిం చారు. అసోషియేట్ డీన్ మాట్లా డుతూ.. గోపాల కృష్ణమూర్తి సేవ లను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు బోధన, బోధనేతర పిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్లు పోయినవి

నేను, అనగా అందోల్ శ్రీలత అలియాస్ పసునుటి శ్రీలత, భర్త: రవికుమార్, వయస్సు: 50 సం॥, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 6-1-193, V.D.O. కాలనీ, ఖమ్మం జిల్లా. మా అమ్మగారైన పసునుటి పుల్లమ్మగారి దస్తావేజు నెం. 3628/1982 కలిగిన చేతిసంచి తేది: 19-10-2024న మధ్యాహ్నం 12.00 గం॥ సమయంలో ఖమ్మం, భానాపురం ఆర్చి సమీపంలో ఆటోలో వెళుతుండగా పొరపాటున క్రింద జారి పడిపోయినది. అట్టి చేతిసంచి ఎంత వెతికినా దొరకలేదు. కావున, పైన తెలిపిన డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికితే ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు. అందోల్ శ్రీలత, ఖమ్మం జిల్లా:
9059485915

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

ఆదివాసీలు ఐకమత్యంతో ముందుకుసాగాలి

గిరిజనోద్యమ నాయకుడు కుమ్రం భీం జయంతి వేడుకల్లో వక్తలు

ఆదివాసీలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు. గిరిజనోద్యమ నాయకుడు కుమ్రం భీం ఆశయాలను సాధించేందుకు 'జల్ - జంగిల్ - జమీన్' ఉద్యమం తరహాలో పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ ముద్దుబిడ్డ, గిరిజన పోరాట యోధుడు కుమ్రం భీం జయంతి వేడుకలను ఆయా పార్టీలు, ఆదివాసీ, గిరిజన సంఘాల నాయకులు మంగళ వారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల కుమ్రం భీం విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాల్వంచ మండలం రాజాపురం (యానంబైలు)లో 'జల్ - జంగిల్ - జమీన్' ఉద్యమం గురించి కిన్నెరసాని మోడల్ స్కూల్ హెచ్ఎం రామారావు ప్రసంగించారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 22

మణుగూరు టౌన్: నివాళి అర్పిస్తున్న రేగా, బీఆర్ఎస్ నాయకులు

భద్రాచలం : కుమ్రం భీం జయంతి వేడుకల్లో నీటిపారుదలశాఖ అధికారులు, ఉద్యోగులు

దుమ్ముగూడెం : కుమ్రం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్

దమ్మపేట : కుమ్రం భీం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

పాల్వంచ రూరల్: కుమ్రం భీం జయంతి వేడుకల్లో యువకులు

నలుగురు చోరులు అరెస్టు

పలు ఆభరణాలు, నగదు, సామగ్రి, సెల్‌ఫోన్లు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రెహమాన్

చుంచుపల్లి, అక్టోబర్ 22: స్థానిక విద్యానగర్‌కా లనీలో ఈ నెల 9న జరి గిన బంగారు ఆభరణాల చోరీ ఘటనలో నలు గురు నిందితులను పోలీ సులు అదుపులోకి తీసు కున్నారు. చుంచుపల్లి పీఎస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రెహ మాన్ ఆ వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం రైటర్‌బస్తీకి చెందిన రిటైర్డ్ సీని యర్ సైంటిఫిక్ ఆఫీసర్ బొడ్డపాటి వెంకటేశ్వరరావు ఈ నెల 9న తన భార్యకు చెందిన బంగారు ఆభరణాలను స్థానిక పోస్టాఫీస్ ఎస్‌బీఐ బ్రాంచి లాకర్ నుంచి తీసుకొని తన కారు ముందు సీట్లో పెట్టుకొని ఇంటికి వెళ్తున్నాడు. మధ్యలో విద్యానగర్ ఆర్‌కే సూపర్‌మార్కెట్ వద్ద ఆగి అక్కడ కిరాణా సరు కులు కొనుగోలు చేశాడు. వాటిని తన కారు డిక్కీలో పెడుతున్న సమయంలో నిందితుడు తంబళ్ల నితీశ్ అలియాస్ రాజు అలియాజ్ నాని.. ఆ కారు ముందు తలుపు తెరిచి బంగారు ఆభరణాలను చోరీ చేశాడు. నిమ్మల వినయ్ కుమార్ అలియాజ్ చింటు అలియాజ్ పులి, గుంజి వీరబాబు, మహ్మద్ నయీంల మద్దతుతో అక్కడి నుంచి పారిపోయాడు. మొత్తం 190 గ్రాము లున్న ఆ బంగారు ఆభరణాల్లో కొన్నింటిని వారికి కూడా పంచాడు. నింది తులు ఆ ఆభరణాల్లో కొన్నింటిని తాకట్టు పెట్టారు. మరికొన్నింటిని విక్రయిం చారు. వచ్చిన నగదుతో లగ్జరీ సోఫా సెట్ సహా కొన్ని వస్తువులు కొనుగోలు చేశారు. అయితే, సీసీ కెమెరా ద్వారా నిందితులను గుర్తించిన పోలీసులు.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టి మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి కొన్ని ఆభరణాలు, నగదు, మూడు సెల్‌ఫోన్లు, నంబర్ ప్లేట్ లేని బజాజ్ ఆటో, లగ్జరీ సోఫా సెట్ స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు జాగిలం 'జూనో'కు ఎస్పీ అభినందన

పోలీస్ జాగిలం జూనోని అభినందిస్తున్న ఎస్పీ

కొత్తగూడెం క్రైం, అక్టో బర్ 22: తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో స్వర్ణ పతకం సాధించిన పోలీస్ జాగిలం జూనోని ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం తన కార్యాలయంలో అభి నందించారు. ఈ నెల 16 నుంచి 19 వరకు హైదరాబాద్‌లో రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్‌లో జరిగిన పేలుడు పదార్థాలను కనిపెట్టే విభాగంలో జిల్లాకు చెందిన జాగిలం జూనో స్వర్ణ పతకాన్ని సాధించింది. ఈ విభాగంలో మొత్తం 21 పోలీస్ జాగిలాలు పాల్గొనగా అందులో జూనో అత్యుత్తమ ప్రతిభను కనబరిచడం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా జూనో హ్యాండ్లర్ హుస్సేన్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధించే విధంగా శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఈ విధంగా బంగారు పతకం సాధించి జిల్లాకు మంది పేరు తీసుకొచ్చిన జూనోకు ఎస్పీ రోహిత్ రాజు రివార్డును అందజేశారు. ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఆర్ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ లోప రుగ్మతలపై అవగాహన

టేకులపల్లి, అక్టోబర్ 22: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర హాస్టల్‌లో సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో మంగళ వారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు అయో డిన్ లోపం రుగ్మతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్, వైద్య సిబ్బంది దేవ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సులోచన, రమేష్ బాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి ఆలయంలో చోరీ

మణుగూరు టౌన్, అక్టోబర్ 22: సమితి సింగారం పంచాయతీ కార్యా లయం ఎదురుగా మెయిన్‌రోడ్‌లో ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. అంబేద్కర్ సెంటర్ నుంచి పీవీ కాలనీ వరకు నిత్యం రద్దీగా ఉండే రోడ్డులోని అమ్మవారి దేవాలయంలో దొంగలు పడి వెండి కండ్లు, వెండి ఆభరణాలు, పూజా సామగ్రి ఎత్తుకెళ్లారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధిక వర్షాలకు దెబ్బతింటున్న పత్తి పంట

ఆందోళనలో అన్నదాతలు

అధిక వర్షాలకు దెబ్బతిన్న పత్తి చేనులు

చంద్రుగొండ, అక్టోబర్ 22: భారీ వర్షాలకు మండలంలోని పత్తి పంట దెబ్బతింటోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళ వారం కురిసిన వానకు పత్తి తడిసి ముద్దయింది. పత్తి పంట చేతికొచ్చే సమయంలో కొద్ది రోజు లుగా భారీ వర్షాలు కురుస్తుండడం, పత్తి తడిసి నేలరాలడం, కొంత చెట్లపై ఉండి రంగుమార డంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటల పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. తడిసిన పత్తిని మార్కె ట్‌కి తీసుకెళ్లినా ఆశించిన ధరను వ్యాపారులు పెట్టడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మరి కొద్ది రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే రైతుల పెట్టుబడులు సైతం నష్ట పోవాల్సి వస్తదని రైతులు వాపోతున్నారు.

జాకారంలో హెల్త్‌క్యాంప్

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డా. సంఘమిత్ర

ఆళ్ళపల్లి, అక్టోబర్ 22: మండల పరిధిలోని నడిమిగూడెం పంచా యతీ జాకారం గ్రామంలో ఆళ్ళపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డా.సంఘమిత్ర ప్రజలకు వైద్య పరీ క్షలు నిర్వహించి మందులు అందజే శారు. హెల్త్ ఆసిస్టెంట్ శ్రీదర్‌బాబు, నరేష్, విశ్వనాథం, ఏఎన్ఎం సావిత్రి, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

బీటి రోడ్డు మంజురు

ఆళ్ళపల్లి, అక్టోబర్ 22: మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ పెద్దురు గ్రామం నుంచి పాతూరు గ్రామానికి రూ.కోటి 25 లక్షలతో బీటీ రోడ్డు మంజరైం దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాయం రామనర్సయ్య తెలిపారు. పడిగ సమ్మయ్య, వాసం శ్రీకాంత్, ప్రభాకర్, చిరంజీవి, వెంకన్న, రవి, భారత్, ఇందుకు మార్, రాము, అశోక్, సత్యనారాయణ, మహేష్, సాగర్ పాల్గొన్నారు.

మాలల మహాపాదయాత్రకు అనుమతి ఇవ్వాలి

ఎస్పీని కలిసి వినతిపత్రం ఇస్తున్న మాలమహానాడు నేతలు

బూర్గంపహాడ్, అక్టోబర్ 22: దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో భద్రాచలంలో నిర్వహించ నున్న మాలల మహాపాదయా త్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు పిల్లి సుధా కర్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఎస్పీ రోహిత్‌రాజును కలిసి వినతిపత్రం అందజేశారు.

బూర్గంపహాడ్, అక్టోబర్ 22: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ ఈ నెల 25న జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాలల మహాపాద యాత్రకు సంబంధించిన కరపత్రాలను మండల పరిధిలోని మోరంపల్లిబంజర్‌లో మంగళవారం జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ ఆవిష్కరించారు.

ఆళ్ళపల్లి, అక్టోబర్ 22: మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మండల నాయకులు కరకపల్లి సుదాకర్, వేమూరి సత్యం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

భద్రాచలం, అక్టోబర్ 22: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను భద్రా చలం ఎస్సై పీవీఎస్.రావు మంగళవారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను భద్రాచలం శివారులో సిబ్బందితో కలిసి దాడిచేసి పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

బెదిరింపులకు పాల్పడే వ్యక్తిపై అట్రాసిటీ నమోదు చేయాలి

వినతిపత్రం ఇస్తున్న మహిళలు

మణుగూరు టౌన్, అక్టోబర్ 22: మండలంలోని చినరావిగూడెం సమ్మక్క-సారక్క ఇసుక సొసైటీని రద్దు చేయించి మమ్మల్ని దూషించి, బెదిరించిన ఎమ్మెల్యే పాయం అనుచరుడునని చెప్పుకుంటున్న గంట్ల రమే ష్‌బాబుపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మహి ళలు కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు నిరసన తెలిపి అనంతరం డీటీకి వినతి పత్రం అందజేశారు.

జగ్గారంలో వైద్యశిబిరం

దమ్మపేట, అక్టోబర్ 22: మండల పరిధిలోని పట్వా రిగూడెం పీహెచ్‌సీ పరిధిలోని జగ్గారం గ్రామంలో వైద్యులు దివాకర్ మంగళవారం వైద్యశిబిరం నిర్వహిం చారు. గ్రామస్తులకు మలేరియా, టైఫాయిడ్ ఇతర జ్వరాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి రోగులకు డ్రైడేపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో వైద్యసి బ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మునగ, వెదురు సాగుకు సాయం

టేకులపల్లి, అక్టోబర్ 22: ఉపాధి హామీ పథకం ద్వారా మునగ, వెదురు సాగుకు సహాయం అందిస్తు న్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డీవో జి.రవీందర్‌రావు అన్నారు. మంగళవారం మండ లంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ.. మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 43 ఎకరాలు మంజూరు చేసి తోటలు వేయించామని, మండలానికి 1000 ఎకరాల మునగ, వెదురు సాగు లక్ష్యమని అన్నారు. జాబ్ కార్డు కలిగి ఉండి సన్నకారు రైతులు ముందుకు వస్తే మునగ మొక్కలకు, గుంతల తీతకు సాయం అందిస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మునగ సాగుతో లాభాలు : ఏడీఏ

చంద్రుగొండ, అక్టోబర్ 22: మునగ, వెదురు సాగుతో లాభాలు సాధించవచ్చని అశ్వరావుపేట వ్యవ సాయశాఖ ఏడీఏ పి.రవికుమార్ అన్నారు. మంగళ వారం స్థానిక రైతువేదికలో మునగ, వెదురు, మొక్క జొన్న సాగులో మెళకువలపై ఆయన రైతులకు అవగా హన కల్పించారు. రైతులు పంటల నమోదు సైతం చేయించుకోవాలన్నారు. ఏవో వినయ్, ఏఈవోలు శ్రీని వాస్, సాయిభాను పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 22: మునగ సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని ఏవో అనూష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు మునగ సాగుపై ఆమె అవగాహన కల్పిం చారు. మునగ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు తమ వివ రాలు తెలియజేయాలన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

సాయిబాబాకు పూజలు

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, అక్టోబర్ 22: మండల పరిధిలోని ముష్టిబండ, వడ్లగూడెం రహదారి వద్ద ఉన్న దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ కమిటీ బాధ్యులు రావు గంగాధర్ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సాయిబాబా ఆలయాన్ని మంగళవారం దర్శించి పూజలు చేశారు. సోమవారం స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ జరగ్గా ఈ ఆలయాన్ని ఆయన సందర్శించి సాయినాథు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు, దమ్మపేట మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్, అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్త పసుమర్తి రామభద్రం, బీఆర్ఎస్ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో రేపు జాబ్ మేళా

చుంచుపల్లి, అక్టోబర్ 22: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకు లకు క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్, రిలియన్స్ జియో ఇన్ఫర్మేషన్ లిమిటెడ్ సంస్థల్లో పనిచేసేందుకు మొత్తం 550 పోస్టుల భర్తీ కోసం ఈ నెల 24న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం బాబూక్యాంపులోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఇంటర్వ్యూకు అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో రావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 6281344065, 9381476086 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎల్ ఎస్ఎన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

టేకులపల్లి, అక్టోబర్ 22: కోయగూడెం ఉపరితల గనిలో కోల్, ఓబీ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న ఎల్ఎస్ఎన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు మంగళవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో జీఎం పర్సనల్ పీఏకు, డైరె క్టర్ పీఏలకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ లక్కి నేని సురేందర్‌రావు, డి.ప్రసాద్, వీరబ్రహ్మచారి, శివానాయక్ తదిత రులు పాల్గొన్నారు.

నేడు సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 22: సింగరేణి సేవా సమితి ఆధ్వ ర్యంలో సంస్థలోని అన్ని ఏరియాల్లో ఉన్న సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజల కోసం బుధవారం ఆయు ర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించను న్నట్లు జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ మంగళవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మాతా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో స్థానిక సీఈఆర్ క్లబ్‌లో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ శిబిరాన్ని ప్రారంభిం చనున్నట్లు చెప్పారు.

కార్మికులతో సఫలమైన ఎల్ ఎస్ఎన్ కంపెనీ చర్చలు

టేకులపల్లి, అక్టోబర్ 22: కోయగూడెం ఉపరితల గనిలో కోల్, ఓబీ పనులు నిర్వహిస్తున్న ఎల్ఎస్ఎన్ కంపెనీ జీఎం శివ, ఐఎన్‌టీయూసీ గౌరవ అధ్యక్షుడు కోరం సురేందర్ కార్మికులతో మంగళవారం చర్చలు సఫలమయ్యాయి. కార్యక్రమంలో కంపెనీ ప్రతి నిధులు, కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తికి గాయా